

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 17 జూలై 2024







## క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: రెడ్డి అప్పల నాయుడు



శతఘ్ని న్యూస్: ఏలూరులో క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉభయగోదావరి జిల్లాల అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ రెడ్డి అప్పలనాయుడు క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్లకు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఆయన కోరారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 18 నుండి 28 వరకు క్రియాశీలక సభ్యత్వం నమోదు కొనసాగుతుందని వెల్లడించారు. ఏలూరులో పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, వాలంటీర్లతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏలూరు నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు ఇదో సువర్ణ అవకాశంగా మలుచుకోవాలని ఆయన సూచించారు. క్రియాశీల కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల రూపాయలు, అంగవైకల్యం బారిన పడితే 50 వేలు పార్టీ అందజేస్తుందని తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఇందుకోసం నిరంతరం కృషి చేయాలని ఆయన కోరారు. సభ్యత్వ నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరు క్రియాశీలకంగా వ్యవహరించడం ద్వారా ఏలూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేయాల్సి ఉంటుందన్నారు. ఏలూరులో క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయించే 50 మంది వాలంటీర్లతో కూడిన ఒక జాబితాను ఆయన విడుదల చేశారు. ఏలూరు నియోజకవర్గంలో ఎవరైనా నమోదు చేయించుకోవాలనుకునే వారు ఈ వాలంటీర్లను సంప్రదించాలని ఆయన సూచించారు. పార్టీ సభ్యత్వాలు గతంలో కంటే ఎక్కువ సంఖ్యలో చేయించాలని మార్గదర్శకాలు జనసేన వాలంటీర్ల ద్వారా తెలియజేస్తామన్నారు. ఈ సభ్యత్వం ద్వారా పార్టీ కోసం అంకిత భావంతో పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలకు అండగా నిలవడమే ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కార్యదర్శి బొత్స మధు, ఎట్రించి ధర్మేంద్ర, మీడియా ఇంచార్జీ జనసేన రవి, వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 17 జూలై 2024




# జనసేన మంత్రులను, ఎమ్మెల్సీ మరియు నాయకులను కలిసిన వీరిశెట్టి శ్రీనివాస్, వెంకట్ అవుల







శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ లో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముఖ్య కారణం అయిన నాయకులను మరియు కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ తరపున మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, జనసేన పార్టీ ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, మంగళగిరి జనసేన పార్టీ ఇన్చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి విజయవాడ పార్లమెంటు సమన్వయకర్త అమ్మిశెట్టి వాసులను కలిసిన శతఘ్ని న్యూస్ టీం సభ్యులు వీరిశెట్టి శ్రీనివాస్, వెంకట్ అవుల. శతఘ్ని న్యూస్ ఛానెల్ వ్యవస్థాపకులు నిమ్మకాయల నాయుడు గడిచిన మూడు సంవత్సరాల నుంచి జనసేన పార్టీ మరియు నాయకులతో అనుక్షణం ఉండి వారి యొక్క సమాచారాన్ని ప్రజలకు కార్యకర్తలకు అందిస్తూ జనసేన పార్టీ గెలుపుకు కొరకు అహర్నిశలు శ్రమించి, అలాగే రాబోవు రోజుల్లో శతఘ్ని న్యూస్ జనసేన పార్టీ కోసం చేయబోయే కార్యక్రమాలను వివరించడం జరిగింది.

## 24వ వార్డ్ శ్మశానవాటికను సందర్శించిన జనసేన-టిడిపి నాయకులు



శతఘ్ని న్యూస్: పార్వతీపురం మున్సిపాలిటీ 24 వ వార్డులో ఉన్న స్మశాన వాటికను మంగళవారం ఉదయం జనసేన, టీడీపీ, బిజెపి నాయకులు, స్థానికులు, వార్డ్ యువత సందర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు కూడా లేని ఈ స్మశాన వాటికను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. గత ప్రభుత్వంలో ఉన్న వైసిపి ఎమ్మెల్యే, స్థానిక నాయకులు ఓట్లు కోసం వార్డుకు వచ్చిన ప్రతిసారి స్మశాన వాటికను బాగు చేయించి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం అని చెప్పి గడిచిన ఐదు సంవత్సరాల్లో ఒక్కసారి కూడా పట్టించుకోలేదు, మాట తప్పారు అని స్థానికులు తెలిపారు. అలాగే స్మశాన వాటికకు ప్రహరీ వాల్, మెయిన్ గేట్, రోడ్డు, బర్నింగ్ షెడ్, వెయిటింగ్ షెడ్, వాటర్ ఫెసిలిటీ, మరియు పవర్ సప్లై కల్పించాలి అని స్థానికులు డిమాండ్ చేశారు. అనంతరం జనసేన నాయకులు చందక అనీల్ మాట్లాడుతూ ఈ స్మశాన వాటిక 23, 24, 25 వార్డ్ ప్రజలు ఉపయోగిస్తున్నారు అని తెలిసి కూడా వైసిపి ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దారుణం అని అన్నారు. అలాగే వార్డు ప్రజలు చేస్తున్న డిమాండ్లు న్యాయబద్ధమైనవి అని ఈ సమస్యని మన శాసనసభ్యులు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర దృష్టికి తీసుకెళ్తామని. పార్వతీపురం అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న మన ఎమ్మెల్యే ఎప్పుడు ప్రజల పక్షానే ఉంటారు కాబట్టి ఈ సమస్యకు తప్పకుండా ఒక పరిష్కారం చూపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నెయ్యిగాపుల సురేష్, మీసాల కుర్మ, నడిపిల్లి గణపతి, పల్లి గంగ, అట్టాడ చిరంజీవి, బోటు రామకృష్ణ, వానపల్లీ ప్రసన్న, రెల్లి రవణ, ముక్కు సురేష్, పద్మనాభ సంతు, పల్లె సంతు, ఎవర్న బుజ్జి, సవరిల్ల సంతు, రెడ్డి సుధా, కునుకు అనిల్, సారికి భవాని, సారికి దుర్గ, నేరేడుబిల్లి గౌరీ, కొండల శ్రీను, కిషోర్, రాము, చింతాడ శివ, లాడి రవి, రెడ్డి వాసు, జల్దు అప్పలరాజు, కునుకు రవి, బుగత సాయి మరియు జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్వేతపత్రంలో వెల్లడైన వైసీపీ భూకబ్జాల భాగోతం బట్టబయలు: పెంటేల బాలాజి




శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, దోచుకోవటం, దాచుకోవటమే జగన్ నైజమని, ఆయన హయంలో జరిగిన అభివృద్ధి శూన్యమని జనసేన సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేస్తున్న శ్వేతపత్రాలతో జగన్ పారిపాలన కాలంలో కొనసాగిన అవినీతి బట్టబయలౌతుందని పేర్కొన్నారు. వైసీపీ నేతలు భూములు, సహజవనరులను అడ్డగోలుగా దోచేశారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో సహజవనరుల దోపిడీపై సీఎం శ్వేతపత్రంలో అడ్డగోలు దోపిడి బయట పడతుంటే అవినీతికి పాల్పడ్డ వైసీపీ నేతల్లో అలజడి మొదలైందన్నారు.

*** జగనన్న కాలనీలంటూ వేలకోట్లు నొక్కేసారు**

వైసీపీ ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీల పేరుతో తీవ్రమైన అవినీతి చోటు చేసుకుందని బాలాజి అరోపించారు. పేదలకు ఇళ్ల పట్టాల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన 10 వేల ఎకరాలను బలవంతంగా లాక్కున్నారని వెల్లడించారు. వైసీపీ నాయకులు ముందుగానే భూములను తక్కువ ధరకు కొనేసి, రెండింతల ధరకు ప్రభుత్వానికి విక్రయించారని. ఆ భూములు ఇళ్ల స్థలాలకు పనికిరావని తెలిసినా పేదలకు కేటాయించారని, ఆ భూముల లెవెలింగ్ పేరుతోనూ దోచుకున్నారని విమర్శించారు. ఇదే తరహాలో చిలకలూరిపేట నియోజకవర్గంలోనూ మాజీ మంత్రి విడదల రజిని తీవ్రమైన అవినీతికి పాల్పడ్డారని, ఈ విషయంపై రైతులు కూటమి ప్రభుత్వంలో గళమెత్తితే కొంతనగదు వెనుక్కు ఇచ్చారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం పంచభూతాలను సైతం మింగేసిందని, భూములు, గనులు, ఎర్రచందనం, అటవీ సంపదను భారీ ఎత్తున దోచేసిందని విచారణలో వెల్లడిందన్నారు.

**భూకబ్జా బాధితులకు భరోసా..!**

గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు లాక్కున్న భూములను తిరిగి బాధితులకు అప్పగిస్తామని సీఎం చంద్రబాబునాయుడు ప్రకటించటం పట్ల బాలాజి హర్షం వ్యక్తం చేశారు. ఇందువల్ల వేలాది మంది పేద రైతులకు మేలు జరగనుందన్నారు. సీఎం భూ కబ్జాల వివరాలు ప్రభుత్వానికి తెలియజేస్తే వాటికి రక్షణ కల్పిస్తామన్నారని, అవసరమైతే న్యాయపోరాటం చేసి, బాధితులకు సాంత్వన చేకూరుస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

## జనసేన జిల్లా కార్యాలయంలో సిటీ డివిజన్ నాయకులతో కోర్ కమిటీ సమావేశం

శతఘ్ని న్యూస్: నెల్లూరు, జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనలతో 15 మందితో ఏర్పాటు చేసిన కోర్ కమిటీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ సిటీ డివిజన్ నాయకులతో జనసేన పార్టీ జిల్లా కార్యాలయం, గోమతి నగర్ నందు సమావేశం జరిగింది. కోర్ కమిటీ సభ్యులు మరియు డివిజన్ నాయకుల పరిచయ కార్యక్రమం, భవిష్యత్ కార్యాచరణ గురించి మాట్లాడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యాలయం ఇంచార్జ్ జమీర్, కోర్ కమిటీ సభ్యులునూనె మల్లికార్జున యాదవ్, గునుకుల కిషోర్, కృష్ణారెడ్డి, రవి, నాగరత్నం యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, శ్యామ్, చదలవాడ రాజేష్, శ్రీరామ్, శ్రీపతి రాము మరియు సిటీ డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం




బుధవారం, 17 జూలై 2024

## వీర మహిళ సావిత్రికి మనోధైర్యాన్నిచ్చిన వరికూటి

శతఘ్ని న్యూస్: కనిగిరి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా నెల్లూరులో జరిగిన మీటింగుకు వెళ్లి వస్తూ కారు ప్రమాదంలో గాయపడి కోమాలోకి వెళ్లి నెలరోజులు ట్రీట్మెంట్ తీసుకొని ఇంటికి వచ్చిన జనసేన పార్టీ పామూరు మండల వీర మహిళ సావిత్రి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి స్వగృహానికి జనసేన పార్టీ కనిగిరి నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వరికూటి నాగరాజు వెళ్లి పరామర్శించి పార్టీ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసాని ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి రహముల్లా, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ కార్యదర్శి రామిశెట్టి సునీల్ కుమార్, పామూరు మండలం అధ్యక్షులు దరిర్సి ఏడుకొండలు, వరికూటి నరసింహ నూగుల నరసింహారావు, ప్రవీణ్, మల్లికార్జున, నారాయణ మరియు జనసైనికులు పాల్గొన్నారు.



## బలిజల ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమం

శతఘ్ని న్యూస్: నంద్యాల, బలిజల ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమంలో ణాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ, సాంస్కృతిక మరియు సినిమా ఆటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, ఆంధ్రప్రదేశ్ మైనారిటీ మరియు న్యాయశాఖ మంత్రి ఎండి. ఫరూక్, మాజీ మంత్రి మరియు ఎమ్మెల్సీ రామచంద్రయ్య మరియు తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుని బలిజ సంఘం ప్రముఖులు, నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి మరియు బలిజ ప్రముఖులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



## పీలేరు నుండి రాజంపేట రూట్ సర్వే

శతఘ్ని న్యూస్: పీలేరు డిపో మేనేజర్ బండ్లకుమార్, హరినాద్ రెడ్డి, కె.నరసింహారెడ్డి, యస్.కె.హనీఫ్, కండక్టర్ కె.వి.రమణ, డ్రైవర్ ఎం.రామకృష్ణ మంగళవారం పీలేరు నుండి రాజంపేటకు రాజంపేట జనసేన నాయకులు రామ శ్రీనివాస్ మరియు రైతుసంఘం సేవామిత్ర అధ్యక్షులు సుబ్బరామరాజుల ఆధ్వర్యములో రూట్ సర్వే చేయడము జరిగినది. ఈ కార్యక్రమానికి సీనియర్ నేత ఆనంద్ రెడ్డి కలిసి జర్నీ చేశారు. ఈ సందర్భంగా సానిపాయి సర్పంచ్ నేతి ఆంజనేయులు ఆధ్వర్యంలో కొత్తపేటలో స్థానికులు వివిధ గ్రామాల ప్రజలు అభినందిస్తూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన–తెలుగుదేశం నాయకులు కలిసి రాజంపేట ఆర్ టి సి డిపో మేనేజర్ వెంకటరమణకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడపజిల్లా జనసేన లీగల్ సెల్ అధ్యక్షులు కరుణాకర్ రాజు, ఉపాధ్యక్షులు కత్తి సుబ్బారాయుడు, జనసేన సర్పంచ్ సంబేట శివప్రసాద్, వెంకటయ్య, గోపాల్, హరికృష్ణ, వాసుదేవ, సూరి, వెంకటేష్, రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం లీగల్ సెల్ అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, మహిళా నాయకురాలు వాణి శంకర్, ఎన్డియే కూటమి శ్రేణులు అభినందిస్తూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## వీడియో పాటను విడుదల చేసిన మంత్రి దుర్గేష్



శతఘ్ని న్యూస్: నంద్యాల జనసేన నాయకులు రాచమడుగు చందు, సుందర్, గురు బాబు, దండు మురళి ఆధ్వర్యంలో జనసైనికుడు గాయకుడు రమేష్ పాడిన వీడియో పాటను యూట్యూబ్లో విడుదల చేసి వీక్షించిన పర్యాటక, సినిమాటోగ్రఫీ, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్.

## క్రియాశీలక సభ్యత్వంపై విస్తృత స్థాయి సమావేశం

శతఘ్ని న్యూస్: మదనపల్లె, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మదనపల్లె నియోజకవర్గంలో రాయలసీమ కో–కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి ఆధ్వర్యంలో కమ్మవీధిలో జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం 4 వ విడత ప్రారంభం అవుతున్న సందర్భంగా నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాయలసీమ కో–కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి మాట్లాడుతూ జనసేన పార్టీ సభ్యత్వం చేసుకొంటే ఏదైనా ప్రమాదం జరిగినపుడు ఐదు లక్షల వరకు ఇన్సూరెన్స్ వస్తుందని మరియు మిమ్మల్ని క్రియాశీలక సభ్యులుగా పార్టీ అన్ని రకాలుగా ఆదుకుంటుందని, కావున జనసేన పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ సభ్యత్వాలు ఇప్పటి వరకు ఆరు లక్షలకు పైగా ఉన్నాయని ఈ విడత సుమారుగా పది లక్షలకు పైగా సభ్యత్వాలు వాలంటీర్లు నమోదు చేయాలనీ కోరారు మదనపల్లెలో ఆరువేలకు పైగా సబ్యత్వలు చెయ్యాలని అందరూ కలసి కట్టుగా పనిచేసి జనసేన పార్టీని ఇంకా బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్, జిల్లా జాయింట్ సెక్రటరీ సనా ఉల్లా, గజ్జల రెడ్డెప్ప, మండలం అధ్యక్షులు గ్రానైట్ బాబు, పట్టణ అధ్యక్షులు ప్రసాద్ సంద్ర, లీగల్ సెల్ అధ్యక్షులు అమర్ నారాయణ, ఐటీ కో–ఆర్డినేటర్ రాజేష్, ఐటీ విభాగ నాయకులు కల్లూరు లక్ష్మినారాయణ, మదనపల్లి రూరల్ మండలం ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, రామసముద్రం మండలం అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు గడ్డం లక్ష్మిపతి, చాకల విశ్వనాథ్,వీర మహిళలు పట్టణ సెక్రటరీ పద్మావతి, పట్టణ సెక్రటరీ నాగవేణి, రాజారెడ్డి, లవన్న, రూరల్ ప్రధాన కార్యదర్శి జంగాల గౌతమ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గండికోట లోకేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి వరికోళ్ల నాగరాజు, పట్టణ సెక్రటరీ జనర్దన్, గోపాల కృష్ణ, అఫ్రోజ్, క్రాంతి బంగారం, మజ్జల నవీన్ రూరల్ ప్రధాన కార్యదర్శి పవన్ శంకర తదితరులు పాల్గొన్నారు.





## జనసేనపార్టీ చిరు పవన్ సేవాసమితి ఉచిత వాటర్ ట్యాంకర్

శతఘ్ని న్యూస్: రాజోలు, కేశనపల్లి గ్రామానికి చెందిన అడబాల గంగరాజు వాణి పుట్టిన రోజు సందర్భంగా వారు ట్రాక్టర్ డీజల్ మరియు డ్రైవర్ జీతం ధన సహాయంతో మంగళవారం జనసేనపార్టీ చిరు పవన్ సేవాసమితి ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా గొంది దుర్గమ్మగుడి ప్రాంత ప్రజలు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతుంటే జనసేనపార్టీ అద్వర్యంలో ఉచిత త్రాగునీరు అందించడం జరిగింది.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 17 జూలై 2024




# ఆర్థిక ప్రగతి విస్తరించడానికి జాతీయ రహదారులు కీలకపాత్ర పోషిస్తాయి




శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అమలాపురం కలెక్టరేట్ సమావేశపు హాలు నందు జాతీయ రహదారులకు సంబందించిన ఇంజనీర్లు రెవెన్యూ సిబ్బందితో జిల్లాలో నిర్వహిస్తున్న రహదారుల పనుల పురోగతి, మరియు పెండింగ్ అంశాలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ ద్వారా సమగ్రాభి వృద్ధికి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. జిల్లా అభివృద్ధిలో జాతీయ రహదారులు కీలకపాత్ర పోషిస్తాయని, దీనివల్ల ఆయా ప్రాంతాల ఆర్థిక ప్రగతి బహుముఖంగా విస్తరించడం తోపాటుగా ప్రాంతాల మధ్య అనుసంధానం పెరిగి, ఆ ప్రాంతాలు ఆర్థికంగా పురోగమించగలవని తెలిపారు. గమ్య స్థానాలమధ్య ప్రయాణిక, సరుకు రవాణా సదుపాయాలు మెరుగుపడి అన్ని విధాలుగా అభివృద్ధికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు ఆర్థిక వ్యవస్థకు ఉత్తేజం దిశగా ఈ జాతీయ రహదారులు తోడ్పడతాయన్నారు. ప్రతి నెల అవగాహన సమావేశాలు రోడ్లు భద్రతపై రెగ్యులర్గా నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాల బారినపడకుండా మానవ జీవితాలకు రక్షణ కల్పించాలన్నారు. కోనసీమ జిల్లాలో ఉన్న వివిధ జాతీయ రహదారుల విస్తరణకై ప్రతిపాదించిన భూసేకరణ పనులు వేగవంతం చేసి ఆయా రవాణా సౌకర్యాలు ప్రజలకు అందు బాటులో తెచ్చేందుకు అన్ని చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు జిల్లాలో మూడు ప్రాజెక్టులు ఉన్నాయని ఒకటి 216 ఏ జాతీయ రహదారి పాశర్లపూడి-దిండి రోడ్డు విస్తరణ, రెండవది ఈతకోట వద్ద టోల్ ప్లాజా విస్తరణకు భూసేకరణ మూడవది నరసాపురం-దిండి బైపాస్ రోడ్డుకు 14 కిలోమీటర్ల మేర భూసేకరణ అంశాలు ఉన్నాయన్నారు. జాతీయ రహదారులు రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వపుశాఖ ఆధ్వర్యంలో 216 ఏ రోడ్డు విస్తరణ యానాం నుండి దిండి వరకు మొదటి ప్యాకేజ్ విస్తరణ పనులు 2022 నవంబర్ మాసంలో పూర్తయ్యాయని రెండో ప్యాకేజీ దిండి నుండి ఆరంభమైందని పసలపూడి వద్ద భూసేకరణకు సంబంధించి భూస్వాముల నుండి కొన్ని ఇబ్బందులు ఉత్పన్నమయ్యేనని వీటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్ వారికి సూచించారు. గతంలో ఈ రోడ్డు కేవలం ఏడు మీటర్లు వెడల్పుతో ఉండేదని ప్రస్తుతం దీన్ని పది మీటర్ల క్యారేజీ రోడ్డుగా డివైడర్ తో సహా ఇరువైపులా కాలువలతో విస్తరించి నిర్మించడం జరుగుతుందన్నారు. రోడ్డు నిర్మాణంలో మేజర్ జంక్షన్లో వద్ద రోడ్డు భద్రత పరంగా జాగ్రత్త చర్యలను చేపట్టాలని జాతీయ రహదారుల విభాగాల ఇంజనీర్ల సూచిం చారు. రోడ్ల విస్తరణ అనంతరం సంబంధి త కాంట్రాక్టర్ రోడ్డు నిర్వహణతో పాటుగా రోడ్డుకు ఇరువైపులా ప్లాంటేషన్ డెవలప్ చేయించాలని సూచించారు. రోడ్ల విస్తరణలో భాగంగా అన్ని రకాల రోడ్ల సేఫ్టీ మెజర్మెంట్స్ కచ్చితంగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. జాతీయ రహ దారులపై ఎక్కువగా ప్రమాదాలు సంభవించుచున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి ప్రమాదాల నివారణ కొరకు మరింతగా భద్రత చర్యలను పటిష్టం చేయాలన్నారు. గతంలో ఉన్న రోడ్ల స్థితిగతులు, విస్తరణ పరంగా సేకరించిన భూ వివరాలు, తుఫాను సందర్భంగా ఏవైనా జాతీయ రహదా రులు దెబ్బ తిన్నయా, మేజర్ జంక్షన్లు రోడ్డు అలైన్మెంట్ మార్పులు జరిగాయా అన్న వివరాలను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. పాసర్లపూడి గ్రామంలో భూ, ఇంటి స్థల యజమానుల నుండి భూసేకరణ విషయంలో ఉన్న అభ్యంతరాలను సంప్రదింపుల ద్వారా పరిష్కరిస్తూ ముందడుగు వేయాలని ఆయన అధికారులకు సూచించారు. శివకోడు గ్రామంలో నష్టపరిహారం చెల్లింపులో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు జాతీయ రహదారి 16ఏకు సంబంధించి జొన్నాడ వద్ద రావులపాలెం వద్ద ఇతర ప్రాంతాలతో కలిపి 11 జంక్షన్లు ఉన్నాయని వీటిని బ్లాక్ స్పాట్లుగా గుర్తించి భద్రతా పరంగా పటిష్టమైన చర్యలు గైకొనాలన్నారు. ప్రమాదాల నివారణకై మడికి చెముడు లంక చోప్పెల్ల గ్రామాలకు సంబంధించి సర్వీస్ రోడ్డు మూడు కిలో మీటర్ల మేర నిర్మించేందుకు టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. జొన్నాడ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణ పనులు నవంబర్ నాటికి పూర్తి చేయాలని ఆయన సంబంధిత కాంట్రాక్టర్కు సూచించారు. రావులపాలెం జంక్షన్ లో ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని తాను స్వయంగా పరిశీలించి తగు చర్యలు గైకొనడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా రావులపాలెం డిగ్రీ కళాశాల వద్ద ప్రతిపా దించిన సర్వీస్ రోడ్డును తాను పరిశీలన చేస్తానని తెలిపారు. ఈతకోట టోల్ ప్లాజా వద్ద శాశ్వత భవనాలు మౌలిక వసతులు కల్పనకు భూసేకరణ చేప ట్టడం జరిగిందన్నారు. తరచుగా ప్రమాదాలు సంభవిస్తున్న రావుల పాలెం మల్లయ్య దొడ్డి జాతీయ రహదారిపై ఇసుక లారీలు పార్కింగ్ చేయకుండా తగు చర్యలు గైకొనాలన్నారు. నరసా పురం -దిండి రోడ్డు విస్తరణ భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి టెండర్ దశలో ఉన్న ఈ ప్రాజెక్టుకు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్,జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు, జాతీయ రహదారులు రోడ్డు రవాణా రహదా రుల మంత్రిత్వపు శాఖ పి.డి సాయి శ్రీనివాసులు జాతీయ రహదారుల అధికార సంస్థ కార్యనిర్వాహక ఇంజనీర్ (విశాఖ పట్నం) ఈ శ్రీనివాసులు, జాతీయ రహదారుల అధికార సంస్థ పథక సంచాలకులు (రాజమండ్రి) డి సురేంద్రనాథ్, ఆర్డీవోలు జి కేశవర్ధన్ రెడ్డి, జీవీపీ సత్యనారాయణ ఆర్ అండ్ బి ఎస్ ఇ బి రాము, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీపీ దక్కత డిల్లీరావు పుట్టినరోజు వేడుకలు



శతఘ్ని న్యూస్: ఇచ్చాపురం, మాజీ ఎంపీపీ జన్మదిన వేడుకలు ఇచ్చాపురం పట్టణ పరిధిలోని బస్ స్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి డిల్లీరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనువాస్, పద్మనాభం, సాలిన డిల్లీ, కామేశ్వరరావు, గోపి, సూర్యనారాయణ, కాళ్ల జయదేవ్, డిల్లీ, బాబ్జీ, నరేంద్ర, దిలీప్, మాధవరావు, కృష్ణ, తులసయ్య, పరశురామ్ తదితరులు నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాల ఏర్పాటు

శతఘ్ని న్యూస్: ఎచ్చెర్ల నియోజకవర్గం, లావేరు మండలం, లావేరు గ్రామ పంచాయితీలో ఉమ్మడి జనసేన-బిజెపి-టిడిపి స్థానిక నాయకుల ఆధ్వర్యంలో లావేరు పంచాయితీ గ్రామ సచివాలయం-1, సచివాలయం-2 సిబ్బందికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలను సచివాలయం -1, సచివాలయం-2 సిబ్బందికి నాయకులు సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నాయకులు లావేరు జనసేన పార్టీ మండల అధ్యక్షులు బార్నాలా దుర్గారావు స్థానిక నాయకులు బిజెపి సీనియర్ నాయకులు శ్రీరాములు, గురిజా శ్రీను, లంకలపల్లి కృష్ణ, మాకాన కృష్ణ, నవిరి రాజు, దోర రాజా రమేష్, లంకలపల్లి నరేష్, రేగాన మూర్తి, ముప్పిడి వెంకటరమణ, రేగాన ప్రేమ్ కుమార్ (పండు) మరియు లావేరు మండల జనసేన నాయకులు పాల్గొన్నారు.




## క్రియాశీలక సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన తీగల చంద్రశేఖర్ రావు



శతఘ్ని న్యూస్: నెల్లూరు, ఈ నెల 18 వ తేది నుంచి 28 వ తేది వరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు తెలిపారు. గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి కష్టపడిన కార్యకర్తలకు, వారి కుటుంబాలకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో జనసేన పార్టీ నాల్గవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించేందుకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయించారన్నారు. ఈ నెల 18 నుంచి 28 వ తేది వరకు అనగా 10 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని నాయకులు ఒక యజ్ఞంలా భావించి గ్రామస్థాయిలో తీసుకువెళ్లాలని కోరారు. అనంతరం పీఓసీ కె మోహన్ మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు 5 లక్షల ప్రమాద జీవిత భీమా, 50 వేల రూపాయలు ప్రమాద భీమాసౌకర్యం లభిస్తుందని తెలిపారు. గూడూరు నియోజకవర్గ పరిధిలోని జనసేన నాయకులు, పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు, అభిమానులు క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు కుందర్తి నాగార్జున, వంశీ, మండలాల అధ్యక్షులు, నాయకులు దామవరపు బాల సుబ్రమణ్యం, రౌతు శివకుమార్, గోను క్రాంతి కుమార్, అక్బర్, సోమిసెట్టి మనోజ్, సుమన్, సాయి, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ హోమ్ మినిస్టర్ వంగలపూడి అనితని మర్యాదపూర్వకంగా కలిసిన ఆకేపాటి సుభాషిని



శతఘ్ని న్యూస్: ఏపీ హోమ్ మినిస్టర్ వంగలపూడి అనితని జనసేన పార్టీ రాష్ట్ర పి.ఏ.సి కార్యదర్శి ఆకేపాటి సుభాషిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 17 జూలై 2024




## దాతృత్వం చాటుకున్న బొలిశెట్టి

శతఘ్ని న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం నియోజకవర్గం, తాడేపల్లిగూడెం పట్టణంలోని వీకర్స్ కాలనీకి చెందిన గొల్ల రమణ కుమారుడు గొల్ల రాజేష్ (15) రెండు కిడ్నీలు కంప్లైంట్ రావడంతో ఆర్థిక పరిస్థితి బాగోలేని పరిస్థితిలో ఉన్నప్పుడు తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా బొలిశెట్టి తాడేపల్లిగూడెం ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంటుతో మాట్లాడి అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం గుంటూరులోనే జిజిహెచ్ హాస్పిటల్ నందు మెరుగైన వైద్యం అందించాలని తక్షణ ఆదేశాలు జారీ చేశారు. దీనితో పాటుగా తక్షణ ఆర్థిక సాయం కింద రూపాయలు 10000/- వారికి అందించి వారికి ఏ విధమైన సహాయసహకారాలు కావాలన్నా మా పార్టీ కార్యాలయం సంప్రదించవచ్చని హామీ ఇచ్చి వారికి మానసిక ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది.

## వలవల బాబ్జి ఆధ్వర్యంలో 90వ వారం అన్న క్యాంటీన్ అన్నదానం - ముఖ్యఅతిథిగా బొలిశెట్టి



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, తాడేపల్లిగూడెం తాలూకా ఆఫీస్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం 90 వారానికి చేరింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ 89వ వారంలో తెలుగుదేశం శ్రేణులకి 90 వ వారం నా ఖర్చుతో చేయాలని అనగా ఈ వారం ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అలానే వచ్చేనెల మా అమ్మగారి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని తెలుగుదేశం శ్రేణులని కోరారు. త్వరలో ప్రభుత్వం అన్ని మండలాల్లోనూ , అన్ని జిల్లాల్లోనూ అన్నా క్యాంటీన్లో పునర్ధరించి ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం కేవలం ఐదు రూపాయలకే అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వలవల బాబ్జి, బిజెపి ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ, మరియు ఉమ్మడి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యావేత్త జంగా గోపాల్ కన్నుమూత - ఎమ్మెల్యే బొలిశెట్టి నివాళి



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, పట్టణంలో పలు విద్యాసంస్థలు స్థాపించి వేలాదిమంది విద్యార్థులను తీర్చిదిద్దిన ప్రముఖ విద్యావేత్త, పట్టణ ప్రముఖులు జంగా గోపాల్ (87) మంగళవారం ఉదయం ఏలూరులోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో కన్నుమూశారు. బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆయనను గతవారం ఏలూరులోని ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ ఆయన మంగళవారం తెల్లవారు జామున తుదిశ్వాస విడిచారు. జంగా గోపాల్ భౌతిక కాయాన్ని ఏలూరు నుండి మంగళవారం ఉదయం 10 గంటలకు కింబర్లీ విద్యాసంస్థల ఆవరణకు తీసుకు వచ్చారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ జంగా గోపాల్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.



## ఏపీ హోమ్ మినిస్టర్ వంగలపూడి అనితని మర్యాదపూర్వకంగా కలిసిన కీర్తన

శతఘ్ని న్యూస్: ఏపీ హోమ్ మినిస్టర్ వంగలపూడి అనితని జనసేన పార్టీ అధికార ప్రతినిధి కీర్తన మంగళవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.

## మంత్రి నాదెండ్లను మర్యాదపూర్వకంగా కలిసిన బోడపాటి శివదత్



శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## సమాజ దృక్కోణాన్ని మరో కోణంలో చూసేది ఫోటోగ్రాఫర్



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం స్థానిక ఉషా గ్రాండ్ నందు నికాన్ కంపెనీ కొత్త కెమెరాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్. అనంతరం బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజాన్ని సృజనాత్మకంగా చూసి మరో కోణం ఆవిష్కరించే ఫోటోగ్రాఫర్లకు తన అండ ఎప్పటికీ ఉంటుందని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలోని ఉషా గ్రాండ్ లో నిర్వహించిన ఫోటోగ్రాఫర్ల దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తమ స్వలాభం కోసం సమాజాన్ని విచ్చిన్నం చేసిందన్నారు. కొన్నిచోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి లక్షల రూపాయల విలువ చేసే సైట్లను కోట్లకు కొన్నట్టు చూపించి దోచుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం అందిస్తామని అందులో భాగంగానే ఫోటోగ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఫోటోగ్రాఫర్లకు ఆసరాగా నిలుస్తున్న నికాన్ కంపెనీ వారిని ఈ సందర్భంగా అభినందించారు.



## త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరిన గంటి పెదపూడి ప్రజలు




శతఘ్ని న్యూస్: పి.గన్నవరం నియోజకవర్గం, గంటి పెదపూడి గ్రామానికి త్రాగడానికి నీరు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత వైసిపి ప్రభుత్వం జల జీవన మిషన్ పథకం క్రింద ఈ గ్రామానికి వాటర్ లైన్ వేయడం జరిగింది. ఈ వాటర్ లైన్ పైపులను తక్కువ గేజ్ పైపులు వాడటం వల్ల పైపులు పగిలిపోయి ఈ పైపుల్లోకి డ్రైనేజీ వాటర్ కలిసి నీరు కలుషితమై గంటి పెదపూడి గ్రామ ప్రజలు త్రాగడానికి నీరు కావాలంటే డబ్బులు పెట్టి కొనుక్కోవాల్సి వస్తుంది. మంగళవారం అధికారులు వచ్చి వాటర్ ను టెస్ట్ చేయడం జరిగింది. గ్రామంలోని వాటర్ ట్యాంక్స్ మరియు వాటర్ పైప్స్ నందు ఉన్న తాగునీరు టెస్టింగ్ చెయ్యగా ఆ నీరు తాగుటకు పనికిరాదని తేల్చిచెప్పారు. వాటర్ పి.హెచ్ లెవెల్ 10 పాయింట్స్ వచ్చింది. గత వైసీపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జల జీవన్ మిషన్ పథకం ద్వారా ఇచ్చిన వాటర్ పైప్స్ నాణ్యత లేని పైప్స్ గ్రామంలో వేయటం జరిగింది. కావున పైప్స్ పగిలిపోయి డ్రైనేజీ వాటర్ కలిసిపోతుంది. గ్రామ ప్రజలు తాగటానికి వాటర్ లేక ప్రతిరోజు 20 లీటర్స్ టిన్స్ కొనుగోలు చేస్తున్నారు. కావున అధికారులు మా గ్రామ ప్రజల చిరకాల ప్రధాన వాటర్ సమస్యను తీర్చావలసినదిగా కోరుచున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు మండల పార్టీ ఉపాధ్యక్షులు కొమ్మల శ్రీనివాసరావు, టిడిపి గ్రామశాఖ అధ్యక్షులు బొరుసు సుబ్బరాజు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు యర్రంశెట్టి సాయిబాబా, గ్రామ సర్పంచ్ దంగేటి సత్యనారాయణ, జనసేన ప్రధాన కార్యదర్శి అడ్డగళ్ళ సురేష్, బొరుసు మహేష్, బొండాల రాజు తదితరులు పాల్గొన్నారు.


# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

బుధవారం, 17 జూలై 2024

## ప్రజా సమస్యలపై కలెక్టర్ ప్రశాంతితో ఎమ్మెల్యే బలరామకృష్ణ భేటీ

★ ఎన్ఆర్ఈజీఎస్ పనులు కింద 18 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని వినతి

★ చక్రద్వార బంధం గ్రామంలో బోర్ వెల్స్ వేసేందుకు రూపాయలు 15 లక్షలు మంజూరు చేయాలి.

★ కాటవరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మరమ్మత్తులు, రీప్లేస్మెంట్ పనుల నిమిత్తం పరిపాలనపరమైన అనుమతులు కోసం వినతి

శతఘ్ని న్యూస్: రాజనగరం, ప్రజా సమస్యల పరిష్కారానికి రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి గారిని కలిశారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ప్రశాంతితో భేటీ అయిన ఎమ్మెల్యే బలరామకృష్ణ రాజానగరం నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న కీలకమైన సమస్యలను ప్రస్తావించి. నిధుల మంజూరుతో పాటు పరిపాలనపరమైన అనుమతుల కోసం విన్నవించారు.

1.ఉపాధి హామీ పథకం నిధులు 17.75 కోట్లు మంజూరు చేయాలి

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వివిధ పనుల నిమిత్తం సుమారు 18 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కలెక్టర్ ని కోరారు. కోరుకొండ మండలంలో 8.35 కోట్ల రూపాయలు, సీతానగరం మండలంలో 4.40కోట్ల రూపాయలు, రాజానగరం మండలంలో ఐదు కోట్ల రూపాయలు ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో 112 పనులు నిమిత్తం అత్యవసరంగా మంజూరు చేయాలని వివరించారు. వీటితోపాటు కొన్ని రద్దయిన పనుల కు బదులుగా 106 కొత్త పనులకు పరిపాలన పరమైన అనుమతులు మంజూరు చేయాలన్నారు.

2. చక్రద్వార బంధం గ్రామస్తుల మంచినీటి సమస్య తీర్చాలని వినతి

చక్రద్వారబంధం గ్రామంలో ప్రజలకు అవసరమైన బోర్వెల్స్ వేయడానికి 15 లక్షల రూపాయలను మంజూరు చేయాలని కోరారు. చక్ర ద్వారబంధం గ్రామస్తులు మంచినీటి సరఫరా లేకపోవడంతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే బలరామకృష్ణ గారు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఏం చేయాలన్న పంచాయితీలు వద్ద నిధుల కొరత ఉండడంతో ప్రజల మంచినీటి కష్టాలు తీరడం లేదన్నారు. చక్రద్వారబంధం గ్రామస్తుల మంచినీటి సమస్య ఎంతో అత్యవసరంగా పరిష్కరించవలసిన సమస్యని వివరించారు. పరిపాలనపరమైన అనుమతులు ఇస్తే గ్రామస్తుల మంచినీటి సమస్య తీరుతుందని పేర్కొన్నారు.

3. కాటవరం లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మత్తుల నిమిత్తం రూము 30 లక్షలు మంజూరు చేయాలి.

అలాగే కీలకమైన కాటవరం ఇరిగేషన్ స్కీం మరమ్మత్తుల నిమిత్తం 30 లక్షల రూపాయలు అవసరమని ఎమ్మెల్యే బలరామకృష్ణ పేర్కొన్నారు. కాటవరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కింద 2815 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందన్నారు. దీనివల్ల 1142 కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని ఎమ్మెల్యే బలరామకృష్ణ వివరించారు. పంపుల మరమ్మత్తులకు ఇంకా యంత్ర పరికరాల ఓవరాయిలింగ్ కు, పలు మరమ్మత్తుల నిమిత్తం నిధులు అవసరమని తెలిపారు. ఇప్పటికే ఏపీఎస్ఐడీసీ అధికారులు కాటవరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కు సంబంధించి చేపట్టవలసిన మరమ్మత్తులు. ఇతర పనులకు సంబంధించి వేసిన అంచనాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే బలరామకృష్ణ వివరించిన ప్రజా సమస్యలపై సానుకూలంగా కలెక్టర్ పి.ప్రశాంతి స్పందించారు. పరిపాలనపరమైన ఆమోదాలను అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానన్నారు.

## రేగులపాడులో ఎరువుల పంపిణీ



శతఘ్ని న్యూస్: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రస్తుతం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలం, రేగులపాడు పంచాయతీ గ్రామంలో రైతు సేవా కేంద్రం పరిధిలో ఎరువులు పంపిణీ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశిస్తూ వ్యవసాయ సహాయకులు పి.కృష్ణ వంశీ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రంలో 20 టన్నుల యూరియా, 20 టన్నుల డిఏపి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే రైతుకి సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచుతామని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తోటపల్లి మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది అని రైతు సేవా కేంద్రం సిబ్బందికి సకాలంలో ఎరువులు అందించాలని నిమ్మక పాండు సచివాలయం సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు పారిశర్ల వెంకటరమణ, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి జనసేన జానీ, వీరఘట్టం మండల బీజేపీ నాయకురాలు బురిడి సీతాలక్ష్మి, రేగులపాడు గ్రామ టీడీపీ నాయకులు నల్లబారికి శ్రీనివాసరావు, నిడగంటి చినరాము, గిడుమారు వరప్రసాద్, గేదల గౌరునాయుడు, కడగల వెంకటనాయుడు, రేగులపాడు టీడీపీ యువ నాయుకులు తమరాపు రాంబాబు మరియు రేగులపాడు పంచాయతీకి సంబందించిన రైతులు పాల్గొన్నారు.

## ఎస్పీ ఎస్ శ్రీధర్ బదిలీ - అపూర్వ వీడ్కోలు



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, నిబద్ధత, నిజాయితీగా పనిచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్ బదిలీ అయ్యారు. బదిలీపై వెళుతున్న ఎస్పీ శ్రీధర్ కు పోలీస్ అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. అమలాపురం బాలయోగి స్టేడియంలో పోలీస్ పెరేడ్ నిర్వహించి ఆయన సేవలకు గౌరవాన్ని అందించారు. అమలాపురం డిఎస్పీగా, కోనసీమజిల్లా ఎస్పీగా పని చేయటం తన అదృష్టంగా భావిస్తున్నానని ఎస్పీ శ్రీధర్ అన్నారు. అందరి సహకారంతో సార్వత్రిక ఎన్నికలు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్వహించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి బాషాతో పాటు పలువురు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మర్యాదపూర్వకంగా కలిసిన లోకం మాధవి



శతఘ్ని న్యూస్: విజయనగరం, నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి లోకం నాగ మాధవి ఉమ్మడి విజయనగరం జిల్లా కలెక్టర్ అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి నియోజకవర్గంలో గల పలు సమస్యలపై చర్చించడం జరిగింది.

## కిడ్నీ వ్యాధిగ్రస్తునికి ఏస్ జీ ఎఫ్ ఆర్థిక సహాయం



శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం జిల్లా, కవిటి మండలలోని మాణిక్యపురం గ్రామానికి చెందిన దిలీప్ దళాయి అనే యువకుడు గత ఐదు ఏళ్లుగా గ్రామ వాలంటీరుగా పనిచేశారు. గత కొద్ది నెలలు నుండి తన రెండు కిడ్నీలు పాడయి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం సంస్థ సభ్యుల ద్వారా తెలుసుకొని సంస్థ సభ్యులు దిలీప్ నివాసానికి వెళ్లి పరామర్శించి గ్రామస్తుల సమక్షంలో రూపాయలు 8000/- ఆర్థిక సహాయం అందించారు. గ్రామస్తులు సంస్థ సభ్యులను అభినందించారు. సభ్యులు మాట్లాడుతూ విరాల ధాతలకు ధన్యవాదములు తెలుపుతూ పలుస్వచ్ఛంధ సంస్థలు బాధితుడిని అదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

## రెడ్డి అప్పల నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన జైభీమ్ ఆర్మీ అధ్యక్షులు గొల్లా నరేష్



శతఘ్ని న్యూస్: ఏలూరులో ఎన్డీఏ కూటమి విజయానికి ఎంతో కృషి చేసిన జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడుని జైభీమ్ ఆర్మీ అధ్యక్షులు గొల్లా నరేష్ మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలబొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు శంకర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 17 జూలై 2024




## క్రియాశీలక వాలంటీర్లతో రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ సమావేశం





శతఘ్ని న్యూస్: రాజోలు, జనసేన పార్టీ క్రియాశీలకు సభ్యత్వం నమోదు ప్రక్రియ గురించి క్రియాశీలక వాలంటీర్లతో మల్కిపురం ఎల్ ఎస్ ల్యాండ్ మార్క్ లో సమన్వయ కర్త గుండుబోగుల పెద్దకాపు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కార్యకర్తల కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రతి ఒక్కరికి ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి కార్యకర్తకు వారి కుటుంబ సభ్యులకు భరోసాగా ఉంటుందని ప్రమాదం జరిగితే ప్రమాద బీమా యాభై వేల రూపాయలు అలాగే ప్రమాదవశాత్తు ప్రాణ నష్టం జరిగితే 5 లక్షల రూపాయలు బీమా సదుపాయం కల్పించడంతో కార్యకర్తల కుటుంబాలకు భరోసాగా ఉంటుందని, దీనిని ప్రతి జనసేన కార్యకర్త ఉపయోగించుకోవాలని  జనసైనికులకు ఏప్పుడు పార్టీ అండగా ఉంటుందని, వాలంటీర్లు బాధ్యత తీసుకుని జనసైనికులు అందరూ సభ్యత్వ నమోదు చేయించుకునేలా ప్రతి ఒక్కరు పనిచేయాలని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామశాఖ అధ్యక్షులు క్రియాశీలక వాలంటీర్లు, సర్పంచ్ లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లిలో డెంగ్యూ బాధితులకు పరామర్శ



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అమలాపురం రూరల్ రెడ్డిపల్లి గ్రామంలో డెంగ్యూతో బాధపడుతున్న వారిని పరామర్శించిన అమలాపురం శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు. గ్రామంలో పారిశుధ్యంపై డిఎల్పిఓ, పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బందితో మాట్లాడి శానిటేషన్ పై తగుచర్యలు చేపట్టాలని సూచనలు చేశారు.

## జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీకి



శతఘ్ని న్యూస్: రంపచోడవరం, వి.ఆర్.పురం మండలంలోని జూనియర్ కళాశాలకు ఆకస్మిక తనిఖీకి వచ్చిన ఐటీడీఏ పీవో కావూరి చైతన్యతో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ మరియు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్స్ ని నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి కృషి చేయాలని వసతి గృహాల సదుపాయం ఉంటే దూరం నుండి వచ్చే విద్యార్థులు కళాశాలలో చేరుటకు ఆసక్తి చూపుతారని తెలియజేయడం జరిగింది. అలాగే తాగునీటి సదుపాయం కల్పించాలని, కాలేజీ ఆవరణలో ఆకాతాయిలు తిరుగుతున్నారని విద్యార్థినిలకు భద్రత కల్పించాలని చెప్పడం జరిగినది. పీఓ కానూరి చైతన్య మాట్లాడుతూ సమస్యలు తక్షణమే పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందించండి. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాగుల అంజనరావు, కొత్తూరి శేషు, యూత్ నాయకులు ముంజపు సాయిరామ్, మండల సహాయ కార్యదర్శి ముంజపు శ్రీరామ్, వంశీ, నవీన్, పవన్ మరియు ఎం.ఈ.ఓ లక్ష్మీపతి, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రాజు, స్టాఫ్ మరియు విద్యార్థులు ఉన్నారు.




## 20న రామచంద్రపురంలో మెగా జాబ్ మేళా



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, ఈనెల 20వ తేదీ రామచంద్రపురం వి ఎస్ ఎం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న మెగా జాబ్ జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు వివిధ కంపెనీ లకు సంబంధించి పోస్టులు వివరా లను తెలుపుతూ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 30 కంపెనీలు హెచ్ఆర్ ప్రతినిధులు ఈ యొక్క జాబ్ మేళాకు హాజరైన వారిలో తమ తమ సంస్థలకు అనువైన అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారని కావున నిరుద్యోగ యువత ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కాల్లపై తాము నిలబడి జీవించాలని ఆయన సూచించారు. నిరుద్యోగ యువత మధ్య దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఎటువంటి రుసుములు ఈ జాబ్ మేళాలో చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు నేరుగా వెబ్సైట్లో తమ పేర్లు నమోదు చేసుకుని విద్యార్హత ధ్రువపత్రాలతో  జాబ్ మేళాకు హాజరై అర్హతలకు తగ్గట్టుగా మంచి ఉద్యోగ అవకా శాలను చేజిక్కించుకోవాలని ఆయన తెలిపారు. వికాస పథక సంచాలకులు కే.లచ్చారావు మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖా మాత్యులు వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు ఈ జాబ్ మేళాను పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంద న్నారు. నిరుద్యోగ యువత అందరూ ఉదయం 9 గంటలకే తమతమ పేర్లు ఆన్లైను మరియు ఆఫ్లైన్లో నమోదు చేసుకుని అవకాశం ఉన్నదని, సుమారు 1859 ఖాళీలను భర్తీ చేసేందుకు వీలుగా ఈ మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ మెగా జాబ్ మేళా నిర్వహణకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. కోనసీమ జిల్లా మేనేజర్ జి రమేష్, కాకినాడ జిల్లా వికాస మేనేజర్ కే శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక విధానంలో మంత్రులు, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవద్దు: చంద్రబాబు



శతఘ్ని న్యూస్: అమరావతి: ఉచిత ఇసుక విధానంలో మంత్రులు, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకుని చెడ్డపేరు తెచ్చుకోవద్దని సీఎం చంద్రబాబు సూచించారు. కేబినెట్ భేటీ ముగిశాక రాజకీయ అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు.

''అక్టోబరు తర్వాత ఇసుక రీచులన్నీ అందుబాటులోకి వస్తాయి. బోట్ సొసైటీలకు కూడా అనుమతి ఇస్తున్నాం. డంప్ యార్డుల్లో 43 లక్షల టన్నుల ఇసుక ఉంది. వచ్చే 3 నెలల్లో కోటి టన్నుల ఇసుక అవసరం. నదుల్లో పూడిక, బోట్ సొసైటీల ద్వారా 80లక్షల టన్నుల ఇసుక వస్తుంది. కొత్త మంత్రులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలి.

లోటు బడ్జెట్ ఉందని గ్రహించి మంత్రులు పనిచేయాలి. శాఖల సంబంధిత అంశాలపై ప్రతినెలా సమీక్ష చేయాలి. మంత్రులు తమ శాఖల పరిస్థితిని ప్రజలకు వివరించాలి. వివాదాలు లేకుండా ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలి. రాష్ట్ర ప్రయోజనాల కోసమే దిల్లీ వెళ్తున్నాం. ఈనెల 22 నుంచి ఐదు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు ఉంటాయి. పంటలబీమా పథకం అమలుకు ముగ్గురు మంత్రులతో కమిటీ వేస్తున్నాం. గత ప్రభుత్వం ప్రీమియం కట్టకుండా రైతులను మోసం చేసింది'' అని చంద్రబాబు వివరించారు. కాకినాడలో ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి బియ్యం అక్రమాలపై మంత్రివర్గంలో చర్చ జరిగినట్టు సమాచారం. తండ్రి పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్, కొడుకు ఎమ్మెల్యే, ఇంకో కుమారుడు రైస్ మిల్లర్ల అసోసియేషన్ చైర్మన్. ఈ ముగ్గురూ కలిసి బియ్యం రీ సైక్లింగ్ చేసి కిలో రూ.43కి ఎగుమతి చేశారని ఆక్షేపించారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరగాలని నాదెండ్ల మనోహర్ తెలిపారు. వచ్చే మంత్రివర్గ సమావేశంనాటికి ఏం చేద్దాం అనే దానిపై విధివిధానాలతో రావాలని నిర్ణయించారు.